ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.06.07.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బ్రెజిల్‌లోని రియో డి జనీరో కు చేరుకున్నారు.
2. రియో డి జనీరోలో బ్రిక్స్ దేశాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.
3. అమెరికాలోని టెక్సాస్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా 49 మంది మరణించగా, 27 మంది గల్లంతయ్యారు.
4. బెంగళూర్ లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ గోల్డ్ లెవెల్ ఈవెంట్ 2025 పోటీలో ఒలింపిక్ బంగారు పతాక విజేత నీరజ్ చోప్రా ప్రారంభ ఎడిషన్ లో విజయం సాధించారు.

----------------------

**REV. PM-BRAZIL ARRIVAL**

17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బ్రెజిల్‌లోని రియో డి జనీరో చేరుకున్నారు. రియోలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం అనంతరం ప్రధానమంత్రి బ్రెసిలియాకు బయలుదేరుతారు. భారత్, బ్రెజిల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో బ్రెసిలియా దేశ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వాతో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, అంతరిక్షం, సాంకేతికత, వ్యవసాయం, ఆరోగ్యం. ప్రజా సంబంధాలు వంటి అనేక కీలక రంగాలలో ఫలవంతమైన చర్చలు జరపేందుకు తాను ఎదురుచూస్తున్నానని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బ్రెజిల్‌లో ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన మన సాయుధ దళాలకు వందనం చేస్తూ మహిళల బృందం కథక్ ప్రదర్శించింది.. రేపు ఉదయం ప్రధానమంత్రి బ్రిక్స్ ఎజెండాపై చర్చించి, ద్వైపాక్షిక సమావేశాలకు హాజరవుతారు. కాగా ప్రధానమంత్రి బ్రెజిల్ పర్యటించడం ఇది నాల్గవ సారి అని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు.

**NSD**

-------------------

**PM ARGENTINA**

అంతకుముందు ప్రధానమంత్రి అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రక్షణ, వ్యవసాయం, గనుల తవ్వకం, ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులపై రెండు దేశాల మధ్య ఆరు ఒప్పందాలు కుదిరాయి. 57 ఏళ్ల తర్వాత భారత ప్రధానమంత్రి ఒకరు అర్జెంటీనాలో పర్యటించడం ఇదే తొలిసారి.

**NSD**

-------------------

**FM - BRICS MINISTERS**

రియో డి జనీరోలో నిన్న రాత్రి బ్రిక్స్ దేశాల ప్రతినిధులతో జరిగిన సమావేశం సందర్భంగా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. బ్రిక్స్ ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశం సందర్భంగా రష్యా ఆర్థిక మంత్రి ఆంటన్ సిలువానోవ్‌తో జరిగిన సమావేశంలో, నిర్మలా సీతారామన్ ద్వైపాక్షిక సహకారం, ముఖ్యంగా ఆర్థిక రంగంలో, అలాగే న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఆర్థిక మంత్రి సీతారామన్ చైనా దేశ ఆర్థిక మంత్రి లాన్ ఫో'ఆన్‌తో కూడా సమావేశమయ్యారు. ప్రపంచంలోనే

అతిపెద్ద, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రెండు ఆర్థిక వ్యవస్థలుగా, సమగ్ర ప్రపంచ వృద్ధి సాధించేందుకు భారత్, చైనా దేశాలు కట్టుబడి ఉన్నాయని సీతారామన్ ఉద్ఘాటించారు. బ్రెజిల్ దేశ ఆర్థిక మంత్రి ఫెర్నాండో హద్దాద్‌తో సమావేశం సందర్భంగా దక్షిణ సహకారం, COP30 వాతావరణం, ఐక్యరాజ్యసమితి, G20, BRICS WTO వంటి ప్రాంతీయ ప్రపంచ వేదికలలో పాల్గొనడం వంటి పరస్పర ఆసక్తికర అంశాలపై వారు ఇరువురు చర్చించారు.

**NSD**

-------------------

**DAY TEXAS-FLOODS**

అమెరికాలోని టెక్సాస్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా 49 మంది మరణించగా, 27 మంది గల్లంతయ్యారు. ఈ మేరకు అధికారులు భారీ స్థాయిలో సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ వరదల్లో ఇప్పటివరకు దాదాపు 850 మందిని రక్షించారు. ఈ ప్రాంతంలో వరదలు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అదికారులు సూచిస్తున్నారు. వరదలు కారణంగా మొబైల్ గృహాలు, వేసవి శిబిరా,లు క్యాంపింగ్ ప్రదేశాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు స్థానిక అధికారులతో పరిపాలన యంత్రాంగం కలిసి పనిచేస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

**NSD**

-------------------

**PM-ASADHI EKADASHI**

ఈరోజు ఆషాడ ఏకాదశి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రత్యేక రోజున భగవాన్ విట్టల్ కు అందరం పూజలు చేస్తూ ఆయన ఆశీస్సులు పొందుతామని సామాజిక మాధ్యమ పోస్టులో మోడీ చెప్పారు. భగవాన్ విటల్ సమాజాన్ని ఆనందం, సమృద్ధి వైపు నడిపిస్తారని ఆకాంక్షించారు. దేశంలోని ప్రతి ఒక్కరూ పేదలకు, అనగారిన వర్గాల ప్రజలకు సహాయం చేస్తారని ప్రధానమంత్రి ఆశEభావం వ్యక్తం చేశారు.

**NSD**

-------------------

**PM-ASHURA**

ఈరోజు దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో  మొహరంను పాటిస్తున్నారు. ధర్మం, న్యాయం, సత్యాన్ని కాపాడేందుకు కర్బాలలో మహమ్మద్ మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలకు గుర్తుగా ఈ మొహరంను పాటిస్తారు. ఈ సందర్భంగా అనేక మతపరమైన సమావేశంలో ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈ మేరకు అధికారులు విస్తృతమైన భద్రత ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ధర్మం పట్ల హజరత్ ఇమామ్ హుస్సేన్ తన నిబద్ధతను చాటి చెప్పారని, కష్ట సమయంలో నిజాన్ని కాపాడాలనే ఆలోచనలను ప్రజల్లో ప్రేరేపించాలని సామాజిక మాధ్యమ పోస్టులో మోడీ పేర్కొన్నారు.

**NSD**

-------------------

**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------

**PM-SHYAMA PRASAD**

ప్రముఖ విద్యావేత్త డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులు అర్పించారు. దేశ గౌరవాన్ని కాపాడేందుకు ముఖర్జీ తన జీవితాన్ని త్యాగం చేశారని సామాజిక మాధ్యమ పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన, స్వావలంబన సాధించిన దేశ నిర్మాణంలో డాక్టర్ ముఖర్జీ ఆదర్శాలు, సూత్రాలు అమూల్యమైనవని మోదీ పేర్కొన్నారు.

**NSD**

-------------------

**REV VAISHNAW-SYAMA PRASAD**

కేంద్ర రైల్వే, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీలోని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఎంపీలు మనోజ్ తివారీ, బన్సూరి స్వరాజ్ ఇతర నాయకులు కూడా శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళులు అర్పించారు. భారతీయ భాషల ప్రాముఖ్యతను చాటిచెప్పడంలో ముఖర్జీ కీలక పాత్ర పోషించారని వైష్ణవ్ ప్రశంసించారు. కొత్త విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడంతో, భారతీయ భాషల పరిరక్షణ, ప్రచారం అభివృద్ధి కోసం ముఖర్జీ దార్శనికతను ప్రభుత్వం గ్రహించిందని ఆయన అన్నారు.

**NSD**

-------------------

**KAILASH MANSAROVER YATRA**

కైలాష్ మానసరోవర్ యాత్ర 2025 యాత్రికుల మొదటి బృందం నిన్న ఉత్తరాఖండ్‌లోని పిథోరగఢ్‌కు చేరుకుంది, అక్కడ కుమావున్ మండల్ వికాస్ నిగమ్ (KMVN) అతిథి గృహంలో సైన్యం, పరిపాలనా అధికారులు వారిని పూల దండలతో స్వాగతించారు. సాంప్రదాయ చోలియా నృత్యం, సాంస్కృతిక ప్రదర్శనలు యాత్రికులకు ఈ ప్రాంతపు గొప్ప జానపద సంస్కృతిని చాటి చెప్పాయి.

**BYTE - PILGRIMS**

మొదటి బృందం అనుసంధాన అధికారి సంజయ్ గుంజ్యాల్ మాట్లాడుతూ, మొదటిసారిగా, ఒక వైద్యుడు, ఒక వంటమనిషితో సహా ఐదుగురు సభ్యుల బృందం 18 రోజుల ప్రయాణంలో యాత్రికులతో కలిసి ప్రయాణిస్తుందని పేర్కొన్నారు.

**బైట్ - సంజయ్ గుంజ్యాల్**

మొదటి బృందంలో ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, జమ్మూ & కాశ్మీర్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌తో సహా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 45 మంది యాత్రికులు ఉన్నారు. వీరిలో 32 మంది పురుషులు, 13 మంది మహిళలు ఈ బృందంలో ఉన్నారు.

**NSD**

**-------------------**

**Neeraj Chopra**

బెంగళూర్ లో కంఠీరవా స్టేడియంలో నిన్న సాయంత్రం జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ గోల్డ్ లెవెల్ ఈవెంట్ 2025 పోటీలో ఒలింపిక్ బంగారు పతాక విజేత నీరజ్ చోప్రా అత్యద్భుత ప్రదర్శన కనబరిచి ప్రారంభ ఎడిషన్ లో విజయం సాధించారు. 86.18 మీటర్ల త్రో నీరజ్ టైటిల్ ను కైవసం చేసుకున్నారు.

**NSD**

**-------------------**

**Football**

ఫుట్ బాల్ లో షియాంగ్ మై స్టేడియంలో జరిగిన ఏఎఫ్ సీ మహిళల ఎషియన్ కప్ క్వాలిఫైర్ గ్రూప్ బి మ్యాచ్ లో భారత బృందం ఆతిథ్య థాయ్ లాండ జట్టును 2-1 తేడాచో ఓడించి, వచ్చే ఏడాది జరిగే ప్రధాన పోటీకి అర్హత సాధించింది.

**NSD**

**-------------------**

**DAY PM-DALAI LAMA**

టిబెట్ కు చెందిన ఆధ్యాత్మిక గురువు దలైలామా 90 పుట్టినరోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు 140 కోట్ల భారతీయుల తరఫున సామాజిక మాధ్యమా పోస్టులో శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధానమంత్రి.... ప్రేమ, కరుణ,

సహనం, నైతిక క్రమశిక్షణకు దలైలామా చిహ్నమని మోదీ అభివర్ణించారు. దలైలామా సందేశం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఆయన నిత్యం ఆరోగ్యం దీర్ఘాయుష్యుతో  జీవించాలని ప్రార్థించారు.

**NSD**

**-------------------**

**END:**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**SINGHAL** **DP-I**
**06.07.2025**

**REV VAISHNAW-SYAMA PRASAD**

Railways and Information and Broadcasting Minister Ashwini **Vaishnaw** paid floral tribute at the statue of Dr. Syama Prasad Mookerjee in New Delhi today. **Delhi Chief Minister Rekha Gupta, MPs Manoj Tiwari, Bansuri Swaraj, and other leaders also offered tributes to Dr. Mookerjee.** Mr. Vaishnaw lauded Dr. Mookerjee's contribution in advocating the importance of Indian languages. He said that with the introduction of New Education Policy, the government has realized Dr. Mookerjee's vision for the preservation, promotion, and development of Indian languages. He added that the struggle led by Dr. Mookerjee was fulfilled in 2019 when Article 370 was abrogated from the Indian Constitution.

**BYTE-Ashwini Vaishnaw**
**(https://x.com/BJP4Delhi/status/1941693362274435425)**